
ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.31 | సహర్: 5.03 (శుక్రవారం)

ANDHRAJYOTHY



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.136	197	224
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.136	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 37.0 । కనిష్ఠం 24.0

మత్స్యావతారంలో నృసింహుడు

» రాత్రివేళ శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు » వైభవంగా అలంకార సేవలు



మత్స్యావతారంలో స్వామి వారిని తిరువీధుల్లో ఊరేగిస్తున్న వేదపండితులు

యాదగిరిగుట్ట, మార్చి13: యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహుడి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు బుధవారం అలంకారసేవలు వైభవంగా కొనసాగాయి. లక్ష్మీనృసింహుడిని ఉదయం పెండ్లికొడుకుగా మత్స్యావతార అలంకారంలో.. రాత్రికి శేషవాహన సేవలో అర్చకులు ముస్తాబు చేయగా భక్తజనకోటి అలంకార సేవలను సేవించి తరించింది. ప్రధానాలయ అష్టభుజి ప్రాకార మండపంలో పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ రకాల పుష్పాలతో ముగ్ధమనోహరంగా మత్స్యావతారంలో వేదపండితులు, పారాయణికులు, అర్చక బృందం, రుత్వికుల వేద మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జపస్తోత్రాలతో మంగళవాయిద్యాలు మోగుతుండగా.. భక్తజనుల గోవింద నామస్మరణ నడుమ ప్రధానాలయ తిరువీధుల్లో సేవోత్సవం నయనానందరకరంగా సాగింది. అనంతరం తూర్పురాజగోపురం ముందు తాత్కాలిక వేదికపై అలంకార సేవను అధిష్ఠింపజేసిన అర్చకులు వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకార సేవ విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొండపైన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ బ్రహ్మోత్సవ వైదికపర్వాల్లో అలంకారసేవలు, హవన పూజలను దేవస్థాన ప్రధానార్చకులు నల్లంథిఘల్ లక్ష్మీనరసింహచార్యులు, కాందూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందం, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో ఎం.రామకృష్ణారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామికి సంప్రదాయ పూజలు

యాదగిరీశుడికి బుధవారం నిత్యపూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు మూలవర్యులను పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. అనుబంధ శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్య పూజాకైంకర్యాలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.15,30,315 ఆదాయం సమకూరినట్టు అధికారులు తెలిపారు.

చిరుజల్లులు

యాదగిరిక్షేత్రంలో బుధవారం రాత్రి చిరుజల్లులు కురిశాయి. వర్షపు చిరు జల్లులు.. విద్యుద్దీపాల వెలుగుల నడుమ ప్రధానాలయ సప్తరాజగోపురాలు స్వర్ణకాంతులను వెదజల్లుతూ అష్టభుజి ప్రాకారమండపం ప్రతిబింబం కృష్ణరాతి శిలలపై దర్శనమిచ్చిన దృశ్యాలు చూపరులను సంబురపరిచి ఆకట్టుకున్నాయి.స్వర్ణకాంతులతో సప్తరాజగోపుర సముదాయం కనులవిందు చేసింది.



బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని బుధవారం రాత్రి శేషవాహన సేవలో తీర్చిదిద్దారు. లక్ష్మీనారసింహుడు ప్రీతిపాత్రమైన శేష వాహనంపై ప్రధానాలయ తిరువీధుల్లో విహరించారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

- ఉదయం 9 గంటలకు వటపత్రశాయి అలంకార సేవ.. రాత్రి 9 గంటలకు హంస వాహన సేవ.
- వటపత్రశాయిగా దివ్యాలంకారంలో తిరువీధి సేవోత్సవం. యాగశాలలో హవనం, ప్రాకార మండపంలో వేదపారాయణాలు. రాత్రి వేళ హంసవాహనంపై ఊరేగింపు.

వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

» అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి » సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



పానగల్‌లో నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి, మార్చి 13: వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నల్లగొండ మునిసిపల్ కార్యాలయంలో కలెక్టర్ హరిచందన దాసరి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి మంచినీరు విద్యుత్, రోడ్లు వంటి సమస్యలపై బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో 15ఏళ్ల క్రితం వచ్చిన కరువు ప్రస్తుతం పునరావృతమైందని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మంచినీరు కూడా దొరకని పరిస్థితి నెలకొందని, వర్షాలు లేకపోవడంతో బోరు బావులు ఎండిపోయి గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని, కనీసం తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. కర్నాటకలో ప్రభుత్వంతో చర్చలు జరిపి సాగునీరు తెచ్చేలా కృషి చేస్తానన్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అద్దె ట్యాంకర్లు తీసుకొని మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. బడ్జెట్ విషయం తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. అధికారులందరూ ఈ మూడు నెలలపాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచినీరు వృథా చేయొద్దని మంత్రి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నల్లగొండ పట్టణంలో పారిశుధ్యం, మంచినీరు సరఫరా విద్యుత్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నల్లగొండ పట్టణంలో కొన్ని రోడ్లు దుమ్ము లేస్తున్నాయని సమస్యను పరిష్కరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో రైతుల వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోవద్దన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ అడిగిన వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో గృహజ్యోతి, ఉజ్వల యోజన, ఉచిత ప్రయాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో తిరుగుతుంటే తనకు మంచినీటి సమస్య చెబుతున్నారని, పరిష్కరిస్తామన్నారు. అంతకముందు పట్టణంలో రూ.340కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజా ఆరోగ్య శాఖ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు ప్రదీప్‌నాయక్, సమీ, ఖయ్యుం బేగ్, పున్న గణేశ్, బోయినపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి

నల్లగొండ టౌన్: పట్టణ సమీపంలోని పానగల్‌లో గల 19.6 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. వాటర్ ట్రీట్మెంట్ పనులను, తాగునీటి సరఫరా, పానగల్ నీటి శుద్ధి కేంద్రం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి కెపాసిటీ, గ్రామాలు, మునిసిపాలిటీతో పాటు, ఇతర గ్రామాలకు నీటి సరఫరాను మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వేసవిలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశముందని, అందువల్ల ఉన్న నీటితో ప్రజలందరికీ సక్రమంగా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జి.ఎడవల్లి, తెలకంటిగూడెం నీటిశుద్ధి కేంద్రాలను పునరుద్ధరించి వాటి ద్వారా కూడా తాగునీటిని గ్రామాలతో పాటు, చండూరు మునిసిపాలిటీకి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తాగునీటి సరఫరా ఇంజనీర్ ఇన్‌చీఫ్ కృపాకర్‌రెడ్డిని ఫోన్‌లో మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్డీవో రవికుమార్, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పూర్వపు నేతలకే
బీజేపీ టికెట్లు

నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి

నల్లగొండ పార్లమెంట్ టికెట్‌నూ బీఆర్ఎస్ మాజీ నేతకే బీజేపీ కేటాయించింది. బుధవారం ప్రకటించిన బీజేపీ రెండో జాబితాలో రాష్ట్రం నుంచి ఆరుగురిని ప్రకటించగా అందులో నల్లగొండ నుంచి బీఆర్ఎస్ మాజీ నాయకుడు, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చోటుదక్కించుకున్నారు. ఆయన పార్టీలో చేరిన మూడురోజుల్లోనే నల్లగొండ పార్లమెంట్ టికెట్ సాధించుకోగా, మొదటి జాబితాలో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి బూర నర్సయ్యగౌడ్ దక్కించుకున్నారు. ఈయన కూడా బీఆర్ఎస్ మాజీ నేత కావడం గమనార్హం. రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ బీజేపీ బీఆర్ఎస్ మాజీ నేతలను బరిలో దింపినట్లయ్యింది.



నల్లగొండ, మార్చి 13, (ఆంధ్రజ్యోతిప్రతినిధి): నల్లగొండ పార్లమెంట్ టికెట్‌ను బీజేపీ అధిష్ఠానం హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి కేటాయించింది. 2018 ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చిన సైదిరెడ్డి ఆ ఎన్నికల్లో హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. అనంతరం 2019 ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రస్తుత నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2019 ఎన్నికల్లో నల్లగొండ ఎంపీగా గెలిచిన తర్వాత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన హుజూర్‌నగర్ స్థానానికి 2019 అక్టోబరులో జరిగిన ఉపఎన్నికలో సైదిరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత తాజాగా ఆయన బీజేపీ అధిష్ఠానం ఆహ్వానం మేరకు ఆ పార్టీలో చేరి, ఎంపీగా పోటీచేసేందుకు టిక్కెట్ సాధించుకున్నారు. బీజేపీలో చేరిన అంశంపై తన అనుచరులు, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సైదిరెడ్డి టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తుందని, ఎంపీగా గెలిస్తే అభివృద్ధిలో భాగస్వాములమయ్యే అవకాశం దక్కుతుందనే ఉద్దేశ్యంతోనే పార్టీ మారుతున్నానని, అందరినీ సంప్రదించలేకపోయినా అభివృద్ధి కొనసాగింపు కోసం తీసుకున్న నిర్ణయంగా అందరూ ఆమోదిస్తారని ఆశిస్తున్నానని ఈ సందర్భంగా సైదిరెడ్డి పేర్కొన్నారు. ఆయన్ను పార్టీలో చేర్చుకోవడాన్ని ఖండించిన బీజేపీ నాయకులు ఆయనకు టికెట్ ఇవ్వవద్దని అధిష్ఠానానికి విన్నవించినా అధిష్ఠానం వారికి నచ్చజెబుతూ పార్టీ వృద్ధికి, సీటు గెలవాలనే ఏకైక లక్ష్యంతో సైదిరెడ్డికి టిక్కెట్ ఇచ్చినట్లు పార్టీ ఉన్నతస్థాయి వర్గాలు చెబుతున్నాయి. భువనగిరి లోక్‌సభ అభ్యర్థిగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు ఇప్పటికే టిక్కెట్ కేటాయించడం, తాజాగా నల్లగొండ అభ్యర్థిగా సైదిరెడ్డిని ప్రకటించడంతో జిల్లాలో రెండు సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో ముందువరసలో ఉన్నట్లయింది.

తెలంగాణపై బీజేపీ గురి

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంలో భాగంగా ఈసారి దక్షిణాది నుంచి ప్రధానంగా తెలంగాణపై బీజేపీ గురిపెట్టింది. రాష్ట్రంలో డబల్ డిజిట్ సీట్లు గెలుస్తామని పదేపదే చెబుతున్న పార్టీ ముఖ్యనేతలు బీజేపీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రత్యేకంగా కసరత్తు చేశారు. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాలపైనా కన్నేసిన ఆ పార్టీ నేతలు ఇక్కడ బలమైన అభ్యర్థుల్ని బరిలో దింపేందుకు వ్యూహం పన్నారు. మునుగోడు ఉపఎన్నిక సందర్భంలో బీఆర్ఎస్‌ని వీడి బీజేపీలో చేరిన మాజీ ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్‌కు తొలిజాబితాలోనే భువనగిరి టిక్కెట్ కేటాయించారు. భువనగిరి నుంచే ఆయన 2014లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2019లో ఓటమిపాలైనా మళ్లీ ఈ ఎన్నికల్లో బీజేపీ తరుపున బరిలోకి వస్తున్నారు. నల్లగొండ సీటుపైనా దృష్టి పెట్టిన బీజేపీ ఇక్కడ హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని పార్టీలో చేర్చుకొని ఆయనకు టిక్కెట్ కేటాయించింది. ఉమ్మడి జిల్లాలోని రెండు సీట్లనూ పూర్వపు బీఆర్ఎస్ నేతలకే కేటాయించడం, అందులో ఒకరు కీలకమైన బీసీ సామాజికవర్గానికి చెందిన వారుండటం, ఒకవైపు సామాజిక సమీకరణం, మరోవైపు ద్వారా బీఆర్ఎస్ ఓటింగ్‌ని తమవైపు తిప్పుకోవడం ద్వారా లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటాలనే వ్యూహాన్ని బీజేపీ అనుసరించింది. బీజేపీ అధిష్ఠాన వ్యూహం ప్రకారం బీఆర్ఎస్ క్యాడర్, ఓటర్లు బీజేపీకి మళ్లుతారా... ఇందుకోసం బీజేపీ ఇంకా ఏం చేయబోతోందనే అంశంపై రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

నల్లగొండ, మార్చి 13: ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. జిల్లాలో మొత్తం 14,856 మంది విద్యార్థులకు 14,119 మంది పరీక్షలు రాశారు. 737 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

జనరల్ విభాగంలో 12,933 మంది విద్యార్థులకు 12,429 మంది పరీక్షలు రాయగా 504మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1923 మందికి విద్యార్థులకు 1690మంది హాజరయ్యారు. 233 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదు. గురువారం నాటితో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ముగుస్తాయి.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ దాసరి హరిచందన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ రూరల్, మార్చి 13: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఏఆర్వోలు, పోలీస్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్లు, ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్ కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రెండో రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రం లోకేషన్ మార్పులు వస్తే రెండు రోజుల్లో తెలియజేయాలని ఆదేశించారు. మరోసారి బీఎల్‌వో నియామకాలు సరిచూసుకోవాలని, ఎవరైనా బదిలీ అయి ఉంటే ఆ మార్పులు అన్నింటినీ సరిచేసి నివేదిక సమర్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై పోలీసు అధికారులతో చర్చించి రూపొందించాలన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలను గుర్తించాలని, ఎన్నికలకు నియమించిన అన్ని బృందాలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పోలీసు సిబ్బందితో కలిపి శిక్షణ నిర్వహించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎంసీసీ బృందాలను నియమించాలని, సెక్టోరియల్ అధికారులను ముందే గుర్తించి సిద్ధం చేసుకోవాలన్నారు. సెక్టార్ల అధికారులు వారికి కేటాయించిన సెక్టర్లను మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని, పోలీసు అధికారులతో కలిసి సందర్శించాలని తెలిపారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ అనుమతులు, నామినేషన్లు ఇతర సమయాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాటించిన అన్ని నిబంధనలను పాటిస్తూ కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఏఎస్పీ రాములునాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

18 నుంచి 'పది' పరీక్షలు

» ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు » అధికారులకు శిక్షణ పూర్తి » హాజరుకానున్న 19,715మంది విద్యార్థులు

నల్లగొండ,మార్చి 13: పదోతరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 18వ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు 19,715మంది విద్యార్థులు హాజరు కానుండగా ఇందులో 19,302మంది రెగ్యులర్, 413మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. జిల్లాలో 109పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయగా ఇందులో 107 రెగ్యులర్ విద్యార్థుల కోసం, మరో రెండు ప్రైవేట్‌గా పరీక్ష రాసే వారి కోసం కోసం ఏర్పాటుచేశారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా నిమిషం నిబంధనతో చాలామంది పరీక్షకు ఆలస్యంగా వచ్చి విద్యా సంవత్సరం నష్టపోయిన నేపథ్యంలో ఐదు నిమిషాలు సడలింపు ఇచ్చిన మాదిరిగానే పదో తరగతి పరీక్షల సమయంలోనూ ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు.


అధికారులకు శిక్షణ పూర్తి

పదో తరగతి పరీక్షలకు సంబంధించి అధికారులకు శిక్షణ పూర్తిచేశారు. 1000మంది ఇన్విజిలేటర్లు, ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 109సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులనూ అనుమతించరు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో పాటు సిబ్బంది కూడా వీటిని పరీక్ష కేంద్రంలోకి తీసుకురాన్వీరు. పరీక్ష కేంద్రంలోకి తనిఖీకి వచ్చే అధికారులు కూడా ఆ సమయంలో వారి సెల్‌ఫోన్లు వాహనాల్లోనే ఉంచి తనిఖీలకు వెళ్లాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాలల్లో దివ్యాంగుల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. పరీక్షలు రాయలేని వారికి వారు కోరుకుంటే 9వ తరగతి విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారు. ఇందుకోసం ముందుగానే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి పరీక్షలు జరిగే ప్రతీ గంటకు అదనంగా 20 నిమిషాల పాటు సమయం ఇస్తారు.

ముందుగా చేరుకోవాలని అధికారుల సూచన

పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు 40 నిమిషాల ముందుగా చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ పరీక్షలు ఉదయం9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహించనుండగా, 26వ తేదీన సైన్స్ పార్ట్-1 (భౌతికరసాయనశాస్త్రం), సైన్స్‌పార్ట్-2(జీవశాస్త్రం) పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి 11గంటల వరకు జరుగుతాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలుతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి



విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. విద్యార్థులు మొదట ప్రశ్నపత్రం పూర్తిగా చదవాలి. పరీక్షల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు అవగాహన కల్పించాలి. పరీక్షలకు మరో నాలుగు రోజుల సమయం ఉన్నందున ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి వారు ధైర్యంగా పరీక్షలు రాసేలా చూడాలి. పరీక్ష ప్రారంభమైన తరువాత మరో ఐదు నిమిషాల పాటు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు.

– బొల్లారం భిక్షపతి, జిల్లా విద్యాశాఖ అధికారి

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45
తార్నాకూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 10.20PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50PM
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM
Cinepolis సుధా - శాలిబండ 1.40PM
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05
ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20
ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM
సినిమాస్ - బాలానగర్ 10.50PM
సినిమాస్ - చందానగర్ 10.50PM
సినీటౌన్ - మియాపూర్ 1.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్పైమాల్ - సనత్‌నగర్ 1.00PM
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీకృష్ణ క.మం - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ 70 - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
బాలాజీ ఎ/సి - ములుగు
వెంకటేశ్వర 70 - చేర్యాల
మోహన్ 70 - కె.సముద్రం
సూర్య క.మం. - నెక్కొండ
మోహనరంగ - పసర
లక్ష్మి 70 ఎ/సి - దోర్నకల్
దుర్గ 70 ఎ/సి - బోనకల్

ఖమ్మం
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
వెంకటరామ 70 - తల్లాడ
వాసవి 70ఎంఎం - మధిర
శివం 70 ఎ/సి - సారపాక
బాలాజీ - కల్లూరు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వరావుపేట

కరీంనగర్
శివ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 - పెద్దపల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ
సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
చంద్ర 70 - ధర్మపురి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
ఎస్.ఆర్ సినిమాస్ - మంథని

నిజామాబాద్
దేవి 70 - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పరమేశ్వర - బిచుకుంద
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
బృందావన్ - ఆర్మూర్
రామప్రతాప్ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - గద్వాల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
మనోహర్ - నారాయణపేట్
సాయిరాం 70 - అచ్చంపేట్
రామకృష్ణ 70 - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
వనయాంబ - ముక్తిపాడు
భువనేశ్వరి 70 - ఐజా
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస 70 - కడ్తల్
రమణ - నాగర్‌కర్నూల్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
ఈశ్వర్ మూవీ - సూర్యపేట
తిరుమల - సూర్యపేట
విక్టోప్ ఎ/సి - మిర్యాలగూడ
విష్ణురాం ఎ/సి - కోదాడ
సుజన ఎ/సి - చిట్యాల
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
లక్ష్మి 70ఎంఎం - మాల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
వసుంధర - భువనగిరి
పద్మావతి - దామరచర్ల
వెంకటరమణ - నేరేడుచర్ల
విజయలక్ష్మి - నాంపల్లి
వెంకటేశ్వర 70 - కోదాడ
అంజిరెడ్డి 70 - ఆలియా
వెంకటేశ్వర 70 - వలిగొండ

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
మహానంది - లక్సెట్టిపేట
కమల ఎ/సి - బైంసా
శ్రీనివాస - చెన్నూర్
వెంకటేశ్వర - మంచిర్యాల
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సాయిదత్త - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీతిరుమల ఎ/సి - తాండూరు
శారద ఎ/సి - పరిగి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
లక్ష్మి 70ఎంఎం - దేశాయిక్యాంప్
చంద్రహాస్ 70 - గంగావతి
స్మార్ట్‌మూవీస్ - సిర్పూర్ జంక్షన్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 నోవ - మల్లాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తార్నాకూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 4.50pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm
సుధా - శాలిబండ 8.05pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
సినిమాస్ - బాలానగర్ 4.30pm
సినిమాస్ - చందానగర్ 4.20pm
సినీటౌన్ - మియాపూర్ 10.50pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
స్పైమాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 11.00am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
సాయిరాం - ఖమ్మం
శ్రీనివాస - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
మల్టిప్లెక్స్ - గద్వాల్
తిరుమల - మహబూబ్‌నగర్
గీతా - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
జేఆర్ మాల్ - ఆర్మూర్
తిరుమల - సూర్యపేట
గోల్డ్ - మంచిర్యాల
విక్టోప్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురాం - కోదాడ
జిహెచ్‌ఆర్ - కోదాడ
మురళీ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30


PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20am
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరామ 70 - వరంగల్
మెగా 70ఎంఎం - ఖమ్మం
సినీమాక్స్ 70ఎంఎం - నల్గొండ
సీతారామ 70ఎంఎం - ఇల్లందు
శ్రీనివాస 70ఎంఎం - వనపర్తి
వెంకటేశ్వర 70ఎంఎం - కరీంనగర్
శివసాయి 70ఎంఎం - విజా
శ్రీ అశోక 70 - గోదావరిఖని
పరమేశ్వరి 70ఎంఎం - కొత్తగూడెం
వెంకటరామ 70ఎంఎం - జడ్చర్ల
తార 70ఎంఎం ఎ/సి - పాల్వంచ
రామకృష్ణ ఎ/సి - వాంకిడి
వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల
భవాని 70ఎంఎం - పరిగి
అలంకార్ ఎ/సి - సూర్యాపేట
అశ్విని 70ఎంఎం - తొర్రూర్
ఊర్వశి 70 - భూపాలపల్లి
అంజిరెడ్డి 70ఎంఎం - చౌటుప్పల్
భవాని 70ఎంఎం - కాజీపేట
శాంతి 70ఎంఎం - మర్రిపెడ
తిరుమల 70ఎంఎం - ములుగు
వెంకటేశ్వర 70 - తిరుమలగిరి
తిరుమల 70ఎంఎం - పాలకుర్తి
లక్ష్మి 70ఎంఎం ఎ/సి - కోరుట్ల
జ్యోతి ఎ/సి - సదాశివపేట
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట

SRI VIJAYA FILMS

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
ఎస్2 నోవ - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55
స్పైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సినీటౌన్ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తార్నాకూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
లక్ష్మీ - కర్మన్‌ఘాట్ 6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00.2.15,6.00.9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40
తార్నాకూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి
ఈశ్వర్ - అత్తపూర్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
BR హైటెక్ 70 - మాదాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సూపర్ 70ఎంఎం - బాలాపూర్
ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00
PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 10.00,4.15,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00
సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,7.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.15,4.20,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
స్పైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా షహెన్‌షా - చింతల్ 2.15pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.30,7.30,10.20

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తార్నాకూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.05PM
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.15PM
PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 1.45PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 7.35PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40PM
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM
సుధా - శాలిబండ 12.00PM
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25PM
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
సినిమాస్ - బాలానగర్ 1.50PM
సినిమాస్ - చందానగర్ 1.30PM
సినీటౌన్ - మియాపూర్ 2.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
స్పైమాల్ - సనత్‌నగర్ 2.15PM
టివోలి - సికింద్రాబాద్ 1.00PM
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
సాయిరాం - ఖమ్మం
శ్రీనివాస - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
మల్టిప్లెక్స్ - గద్వాల్
తిరుమల - మహబూబ్‌నగర్
గీతా - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
జేఆర్ మాల్ - ఆర్మూర్
తిరుమల - సూర్యపేట
గోల్డ్ - మంచిర్యాల
విక్టోప్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురాం - కోదాడ
జిహెచ్‌ఆర్ - కోదాడ
మురళీ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM
తార్నాకూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం
తిరందాజ్ 70 - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట
వెంకటేశ్వర - తొర్రూరు
నేషనల్ 70 - కల్వకుర్తి
శ్రీనివాస 70 - పొన్నుపండి
భవాని 70 - కొత్తకోట
శ్రీనివాస 70 - వనపర్తి
రుచిత 70 - కారేపల్లి
నారాయణ 70 - హుసనేపర్తి
తారా 70 - మోత్కూర్
శాంతామహల్ - తాండూర్
జయ డీలక్స్ - పరకాల
సాయిదత్త 70 - మెదక్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
రాజశ్రీ 70 - రాయికల్
శ్రీకృష్ణ 70 - మర్పల్లి
హరిహర - జమ్మికుంట
సత్యలక్ష్మి - అచ్చంపేట
భారతీయ క.మం - వర్ధన్నపేట
అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడుతున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీ‌ష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న

ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు



ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గ మధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి


"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.




కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పటాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తాం"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కపీష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.





రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

‘ధరణి’ సమస్యలు వెంటనే పరిష్కరించాలి


అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

మునుగోడు, మార్చి 13: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధరణి రాష్ట్ర కమిటీ సభ్యుడు కోదండరెడ్డి, సునీల్ అధికారులకు సూచించారు. మునుగోడు తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్‌ను బుధవారం వారు పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అధికారులతో చర్చించారు. ప్రధానంగా కొందరు రైతులకు సంబంధించిన భూములను పార్ట్-బీలో పెట్టడానికి కారణాలు, సాదాబైనామా అమలు చేస్తే ఏమేమి సమస్యలు నెలకొంటాయని అడిగి తెలుసుకున్నారు. వారివెంట తహసీల్దార్ నరేందర్, నాయబ్ తహసీల్దార్ నరేష్, సిబ్బందితో పాటు నాయకులు రైతులు ఉన్నారు.

గుర్రంపోడు పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం


యాదవరెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న పత్రం అందజేస్తున్న కిరణ్‌కుమార్

గుర్రంపోడు, మార్చి 13: గుర్రంపోడు పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్నపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నూతన చైర్మన్‌గా చలమల యాదవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత చైర్మన్ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎరువుల అమ్మకాల్లో అవినీతికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ గత నెల 16వ తేదీన జిల్లా సహకార అధికారికి సభ్యులు అవిశ్వాసపత్రాన్ని అందజేశారు. గత నెల 21న నోటీసులు అందజేసి బుధవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా పదిమంది సభ్యులు హాజరై ఆమోదం తెలియజేయడంతో అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆవుల వెంకటయ్యను చైర్మన్ పదవి నుంచి తొలగించారు. వైస్‌చైర్మన్‌గా ఉన్న చలమల యాదవరెడ్డిని ఏకగ్రీవంగా పదిమంది సభ్యులు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. చైర్మన్ ఎన్నిక అనంతరం జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ నూతన చైర్మన్ యాదవరెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు. యాదవరెడ్డి నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా ఎన్నికైన యాదవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, చెనమల్ల జగదీశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు జాల చినసత్తయ్యయాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, నర్సింహారావు, యాదగిరిగౌడ్, సంఘం సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు.

టీజేఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నాగేశ్వరరావు


నియామకపత్రాన్ని అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

మిర్యాలగూడ, నల్లగొండటౌన్, మార్చి 13: తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎం.యాదయ్యలు నియమితులయ్యారు. ఈ మేరకు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం ఉత్తర్వులను బుధవారం వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామిక ఆకాంక్షలను ఎత్తిపడుతూ టీజేఎస్ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలను సంఘటితం చేస్తామని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థి జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీరానాయక్, లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీపీ మోహన్‌రెడ్డిపై అవిశ్వాసానికి రంగం సిద్ధం

మర్రిగూడ, మార్చి 13: మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అసమ్మతివర్గం రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు అసమ్మతివర్గం చండూరు ఆర్డీవోను కలిసి అవిశ్వాసంపై సమాచారం తెలుసుకున్నట్లు తెలిసింది. 2023 జూలైలో ఎంపీపీ మోహన్‌రెడ్డి అవిశ్వాస తీర్మానం పెట్టడానికి దేవరకొండ ఆర్డీవో శ్రీరాములును కలిసి వినతిపత్రం అందజేశారు. అట్టి తీర్మానానికి ఆర్డీవో 2023 ఆగస్టు 5న అవిశ్వాసం పెట్టుకోవచ్చని అని ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై ఎంపీపీ మోహన్‌రెడ్డి 2023 జూలైలో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టే హక్కు ఆర్డీవోలకు ఈనెల 12న హైకోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో అసమ్మతివర్గం నుంచి ఎంపీపీగా పోటీలో ఉన్న తిరుగండ్లపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణి హరికృష్ణతో పాటు మరో ముగ్గురు ఎంపీటీసీలు కలిసి చండూరు ఆర్డీవోను కలిసి అవిశ్వాసం పెట్టడానికి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయానికి రావాలని తెలియజేసినట్లు సమాచారం. ఎంపీపీపై అవిశ్వాసం పెట్టడానికి అసమ్మతివర్గం బలంగా ఉంది.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన


ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

కొండమల్లేపల్లి, మార్చి 13: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో గల బీసీ కాలనీలో మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 20 రోజుల నుంచి మిషన్‌భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక కాలనీలో ఉన్న బోరు మోటారు దాదాపు ఏడు నెలల క్రితం మరమ్మతులకు గురైందని, అధికారులు, నాయకులు ఎవరికి చెప్పినా పట్టించుకోవవడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్‌భగీరథ వాటర్‌తో పాటు మోటార్‌ను మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

శాలిగౌరారం, మార్చి 13: విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని లయన్స్ క్లబ్ జిల్లా యూత్ చైర్ పర్సన్, మోటివేటర్ రేపాల మదన్‌మోహన్, జిల్లా లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్ చైర్ పర్సన్ కేవీ ప్రసాద్ అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా, గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల భయం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు ఉపాధ్యాయులు చెప్పిన చిట్కాలను పాటించి పరీక్షలకు సంసిద్ధత కావాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎల్‌సీ లయన్స్ క్లబ్ కార్యదర్శి మందడి నర్సిరెడ్డి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమారాణి, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, సభ్యులు ఆంజనేయులు, వెంకన్న, రామ్మూర్తి పాల్గొన్నారు.

జెఎంజె స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

శాలిగౌరారం, మార్చి 13: శాలిగౌరారం మండల కేంద్రంలోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఈవో నాగయ్య, ఎస్‌ఐ ఐలయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, అబ్దుల్ సలాం, యాదయ్య, సుధాకర్, ఖాజా, వెంకటమ్మ, నాగలక్ష్మి, సువర్ణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.23 లక్షలు

కనగల్, మార్చి 13: మండలంలోని దర్వేశిపురం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు. ఐదు నెలల కాలానికి గాను 23 లక్షల 16 వేల 959 రూపాయలను భక్తులు కానుకల రూపంలో సమర్పించారని ఎండోమెంట్ సహాయక కమిషనర్ కె.మహేందర్‌కుమార్ తెలిపారు.

నల్లగొండ అభివృద్ధికి కృషి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి, చిత్రంలో కలెక్టర్ హరిచందన, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, నల్లగొండటౌన్, రామగిరి, మార్చి 13: నల్లగొండ మునిసిపాలిటీని ఉత్తమ మునిసిపాలిటీగా తీర్చిదిద్దడంతో పాటు, అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద రూ.55 కోట్ల వ్యయంతో విలీన గ్రామాల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్జీకాలేజీ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ అండ్ హైజీన్ స్ట్రీట్ ఫుడ్ కోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అనేక పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నల్లగొండను ఉత్తమ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, శానిటేషన్, గ్రీనరీపై మునిసిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూ.600 కోట్లతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. 6 లైన్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి రహదారి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా 10, 15లక్షల లీటరు సామర్థ్యం కలిగిన రెండు వాటర్‌ట్యాంకులను చేపట్టామన్నారు. రూ.20కోట్లతో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. హరే రామ హరే కృష్ణ సహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా నార్కట్‌పల్లిలో 25వేల మంది కూలీలు, విద్యార్థులు, పని చేసుకునే వారికి రూ.5 లకే భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎంజీ యూనివర్సిటీలో ఖాళీలను త్వరలోనే భర్తీ చేసామన్నారు. యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాకు 12వేల మంది హాజరుకాగా, 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. త్వరలోనే మరో జాబ్‌మేళాను నిర్వహించి మరికొందరికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ దాసరి హరిచందన, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు .


మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి వెంకట్‌రెడ్డి

మీ అందరికీ అండగా నేనున్నా..

ఇది మన ప్రభుత్వం... రానున్నవన్నీ ఇక మంచిరోజులే ఏ సమస్యలు ఉన్నా నేరుగా నాకు చెప్పవచ్చు, మీ అందరికీ అండగా నేను ఉన్నా, మహిళలందరు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెంకట్‌రెడ్డి మునిసిపల్ మహిళా కార్మికులకు భరోసా ఇచ్చారు. వివిధశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ మహిళా కార్మికులతో కలిసి వాళ్లతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఉల్లాసంగా భోజనం చేశారు. మీ వల్లే పట్టణమంతా ఆరోగ్యంగా ఉంటుందని కార్మికులతో అన్నారు.

మార్కెట్ కమిటీ కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

నల్లగొండ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. మంత్రి వెంకట్‌రెడ్డి సమక్షంలో అధికారులు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా జూకూరి రమేష్, వైస్ చైర్మన్‌గా జూలకంటి వెంకట్‌రెడ్డి, సభ్యులుగా వజ్జ సత్యనారాయణ, ఎల్ల రవీందర్‌రెడ్డి, మల్లెబోయిన ఆంజనేయులు, తంగెళ్ల యాదగిరిరెడ్డి, గంటెకంపు సైదులు, వడాల జానయ్య, నల్లబోతు సైదిరెడ్డి, పులకరం సుజాత, షేక్ కరీముల్ల, మేగావత్ శ్రీనులతో పాటు తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, మార్కెటింగ్ జిల్లా అధికారి శ్రీకాంత్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

● మిల్లర్లతో ఎమ్మెల్యే బీఎల్ఆర్


మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 13: ధాన్యం దిగుమతి, ధర చెల్లింపు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో బుధవారం మిల్లర్లతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు మిల్లు పాయింట్ల వద్దకు తెచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో కాలయాపన జరుగుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అలాగే ధర చెల్లింపు విషయంలో నష్టపోతున్నామని రైతులు ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులు మిల్లర్లు అర్థం చేసుకొని సాధ్యమైనంత మేరకు సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. అనేక ప్రతికూల పరిస్థితుల నడుమ రైతులు పంటలు సాగుచేశారని, అన్నం పెట్టే రైతును నష్టపరిచే మార్గాలు మంచివి కావన్నారు. ఏ సమయంలో ధాన్యం ట్రాక్టర్లు మిల్లుల వద్దకు వచ్చినా దిగుమతి అయ్యేటట్లు చూడాలన్నారు. అధికారులతో చర్చించి రైతులు, మిల్లర్లు సమన్వయంతో ముందుకు సాగి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరి, కర్నాటి రమేష్, రేపాల మధుసూధన్, బండారు కుశలయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే వీరేశం


నకిరేకల్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, మార్చి 13: నకిరేకల్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి అధిక నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ నుంచి కడపర్తి గ్రామానికి రూ.10కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసిందన్నారు. పదేళ్లపాటు అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకుని ప్రజల మధ్య పెడుతున్నారని, వారు చేసుకున్న ఒప్పందాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు చౌగోని రజిత శ్రీనివాస్, గడ్డం స్వామి, కందాళ భిక్షం రెడ్డి, బాజోతు వెంకన్న, కాంట్రాక్టర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యలను అధిగమించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండటౌన్, మార్చి 13: మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పీజీ గ్యాస్ పొందేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్లో ‘మహాలక్ష్మి’ పథకం లబ్ధిదారులకు ఏర్పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్‌మన్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్సిడీ గ్యాస్ పొందేందుకు వినియోగదారులు వారి పూర్తి వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉండగా, డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్డేట్ కాకపోవడం, ఈకేవైసీ బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయకపోవడం వంటి కారణాల వల్ల డేటా అప్‌డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులకు పూర్తిగా ఈ అంశాలపై అవగాహన కలిగించే విధంగా అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద వారికి అర్థమయ్యే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఎల్పీజీ గ్యాస్ డీలర్లకు సూచించారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ సిలిండర్‌పై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దృష్టి సారించాలన్నారు. రంజాన్ సందర్భంగా స్టాక్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైతే సెలవు రోజుల్లో కూడా గ్యాస్ సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జీఎం నాగేశ్వరరావు, డీటీ విజయ, సివిల్ సప్లై సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

జిల్లాలో వైభవంగా స్వామివార్ల కల్యాణాలు


హాలియా: సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హాలియా, నిడమనూరు, కొండమల్లేపల్లి, మిర్యాలగూడ టౌన్, మార్చి 13: జిల్లాలోని పలు చోట్ల స్వామివార్ల కల్యాణాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

● హాలియా సీతారామచంద్రస్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారి తిరుకల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. పూజారి వెంకటాచార్యులు తిరుకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, ప్రముఖులు కాకునూరి నారాయణగౌడ్, నాయకులు చిట్టిపోలు యాదగిరి, తేలపోలు శేఖర్, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, రామకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

● నిడమనూరు మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొల్లోజు అశోక్ కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మేరెడ్డి వెంకట్‌రాహుల్, బొల్లం బాలయ్య, ఉన్నం చినవీరయ్య, బ్రహ్మచారి, రమేష్, నర్సింహాచారి, కృష్ణమాచారి, వెంకటాచారి, రాములు, జ్ఞానేశ్వరాచారి పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి మండల పరిధిలోని మంత్రియతండాలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. స్వామి వారికి రమావత్ లచ్చిరాంకవిత దంపతులు మకరతోరణం సమర్పించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడ్గుల లక్ష్మియాదగిరి, ఇరిగేషన్ డీఈ రూప్‌సింగ్, రవీందర్, బావోజి లచ్చిరాం, బాలునాయక్, పాండు, దేవేందర్‌ఉష దంపతులు, విజయ్, సిద్ధు, భక్తులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలో లోక కల్యాణార్థం భారీ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. పట్టణంలోని వైజంక్షన్‌లో నిర్మిస్తున్న 54అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహపూజలో భార్గవ్ దంపతులు పాల్గొని మాట్లాడారు. భారీ విగ్రహ ఏర్పాటుతో పట్టణానికి మరింత గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి రమేష్, బాబీ, సైదిరెడ్డి, శ్రీనివాస్, ఉదయభాస్కర్, దుర్గాసత్యం, మధుశేఖర్, మధు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

కట్టంగూరు: కట్టంగూరులోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం కట్టంగూరు పశువుల సంతకు వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో ఏడుగురు కాంట్రాక్టర్లు పోటీలో పాల్గొనగా కట్టంగూరుకు చెందిన చెరుకు లింగయ్య అత్యధికంగా రూ.31.55 లక్షలకు పాడి పశువుల సంత వేలం పాటను కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, కార్యదర్శి వడ్లకొండ అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకిరాములు, సత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, దైవ చింతనను కలిగి ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పోకల రాజు అన్నారు. మండలంలోని భీమనపల్లి గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన చర్లగూడెంలో రామాలయ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. రూ.10 వేలు అందజేశారు.

నార్కట్‌పల్లి: మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పెర్క శ్రీకాంత్ తండ్రి మృతి చెందగా 2012 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్ క్లాస్‌మేట్లు కలిసి రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

శాలిగౌరారం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. 350 మంది విద్యార్థులకు మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20మంది సిబ్బందిని నియమించినట్లు నాగయ్య తెలిపారు.

మాడ్గులపల్లి: పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

కట్టంగూరు: మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కట్టంగూరు: కట్టంగూరులోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు జేఎంఆర్ సంస్థ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు.

నార్కట్‌పల్లి: మండలంలోని మాండ్ర జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

హాలియా: జానపాటి సోమయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు భాస్కర్, చేగొండి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని చల్మారెడ్డిగూడెం జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.

రామగిరి: బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా వంగూరి రాఖీ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన కార్యకర్తలతో కలిసి పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

కనగల్: బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పులకరం బిక్షం రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు.

చండూరురూరల్: చండూరు మండలం కస్తాల గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన వెంకటేశం కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామశాఖ తరుపున 1.5క్వింటాళ్ల బియ్యం, రూ.20వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్న అందజేశారు.

మునుగోడు: ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాంనాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలంలోని దోనియాల గ్రామంలో బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన 16ఏళ్ల బాలికకు వివాహం చేయడానికి బాలిక తల్లి, బంధువులు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో బుధవారం ఐసీడీఎస్ అధికారులు గ్రామానికి వెళ్లారు. బాలిక తల్లి, బంధువులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నతనంలో పెళ్లి చేయడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం వారి వద్ద నుంచి లిఖితపూర్వకంగా లేఖను తీసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దివ్యారెడ్డి, ఎస్‌ఐ రాంమ్మూర్తి, ఐసీడీఎస్ సీడీపీవో, సూపర్‌వైజర్ రాధ, ఐసీపీఎస్ సిబ్బంది అంజలి, లలిత, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్: జిల్లాలోని విద్యార్థులకు హైదరాబాద్‌లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లలో రెండు నెలలు నాన్ రెసిడెన్షియల్ ఉచిత ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

మిర్యాలగూడ ఆర్డీవో బదిలీ

మిర్యాలగూడ, మార్చి 13: మిర్యాలగూడ ఆర్డీవో బి. చెన్నయ్య బదిలీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీ ప్రక్రియలో భాగంగా చెన్నయ్య జగిత్యాల ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాల డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న జి.శ్రీనివాసరావును ఇక్కడ ఆర్డీవోగా నియమితులయ్యారు.

కంటైనర్ ఢీకొని హైమాస్ట్ లైట్ ధ్వంసం

నార్కట్‌పల్లి, మార్చి 13: నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై బుధవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం బస్టేజీ యూటర్న్ వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ స్తంభాన్ని కంటైనర్ లారీ ఢీ కొట్టడంతో నేలకొరిగింది. నార్కట్‌పల్లి నుంచి నల్లగొండకు వెళ్తున్న కంటైనర్ అదుపుతప్పి ఎల్లారెడ్డిగూడెం బస్టేజీ నుంచి చెర్వుగట్టు క్షేత్రానికి వెళ్లేదారికి యూటర్న్ వద్ద డివైడర్‌పై రాంకీ సంస్థ ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ స్తంభాన్ని, ట్రాఫిక్ పోస్టును ఢీకొంది. రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని స్టేట్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే తొలగించారు. ధ్వంసమైన ట్రాఫిక్ పోస్టును కూడా తొలగించారు. చెర్వుగట్టు క్షేత్రానికి వెళ్లేందుకు ఉన్న క్రాసింగ్ వద్ద హైమాస్ట్ లైట్ లేకపోతే రోడ్డును దాటే క్రమంలో రాత్రివేళ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైమాస్ట్ లైట్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, చెర్వుగట్టు క్షేత్రానికి వెళ్లే భక్తులు కోరుతున్నారు. ఇక్కడే ఎల్లారెడ్డిగూడెం బస్టేజీ కూడా ఉండడంతో ప్రయాణికులు నిల్చుంటారని, అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్‌ను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

సాగర్ ఎర్త్‌డ్యాంపై అగ్ని ప్రమాదం.. కాలిన కార్పెట్ గడ్డి

నాగార్జునసాగర్, మార్చి 13: నాగార్జునసాగర్ ఎడమ ఎర్త్ డ్యాంపై బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఎర్త్ డ్యాంకు బయట వైపు రెండు ఎకరాల్లో కార్పెట్ గడ్డి కాలిపోయింది. వేసవి కాలం కావడంతో పాటు కార్పెట్ గడ్డికి నీళ్లు లేకపోవడంతో పూర్తిగా ఎండింది. బుధవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు వేయడంతో మంటలు చెలరేగి గడ్డి కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. మంటలను అదుపు చేయడానికి అక్కడే ఉన్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది ప్రయత్నించినా అదుపులోకి రాకపోవడంతో హాలియాలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ సహాయంతో సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా ఈ ఏడాదిలో ఎర్త్ డ్యాంపై ఉన్న గడ్డి రెండుసార్లు ఇలా మంటల్లో కాలింది.

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ

నార్కట్‌పల్లి, చిట్యాల, మార్చి 13: రామాయణ మహాకావ్యాన్ని సామాన్యులకు అర్థమయ్యే సరళ రీతిలో రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు బిక్షపతి అన్నారు. పట్టణంలోని కుమ్మర శాలివాహన సంఘం భవనంలో బుధవారం నిర్వహించిన మొల్ల జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల్లో అభ్యుదయ భావాలు రేకెత్తించిన మొల్ల స్త్రీ కవిత్వం, శూద్ర కవిత్వంపై నిషేధం ఉన్న సమయంలోనే స్త్రీలు సాహిత్యంలో తక్కువ కాదని నిరూపించిన వనిత అని కొనియాడారు. మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రాధారపు రమేష్, దేవయ్య, బండారు శ్రీనివాస్, సత్యనారాయణ, రాధారపు వెంకటయ్య, మల్లేశం, బిక్షం, వీరస్వామి, జానకిరాములు, శ్రీహరి పాల్గొన్నారు.

● చిట్యాలలో భవానీ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నాయకులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, కంబంపాటి నర్సింహ, అరూరి సత్తయ్య, అరూరి శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో జీవితఖైదు

నల్లగొండటౌన్, మార్చి 13: మద్యానికి బానిసై, భార్యను హత్యచేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా ఫ్యామిలీ కోర్టు, మూడో అదనపు డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి దుర్గాప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు. జిల్లా ఎస్పీ చందనాదీప్తి తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి మండలం హర్యతండాకు చెందిన నేనవత్ తౌర్య రెండో కుమార్తె విజయను పెద్దవూర మండలం చింతపల్లితండాకు చెందిన జటావత్ శ్రీనుకిచ్చి 2009లో వివాహం చేశారు. వీరి వివాహ జీవితం కొంతకాలం సాఫీగా సాగింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం తర్వాత జటావత్ శ్రీను మద్యానికి బానిసై ఎలాంటి పనిచేయకుండా తిరుగుతుండేవాడు. భార్యతో తరుచూ గొడవ పడుతుండేవాడు. భర్త వేధింపులు భరించలేక విజయ తల్లిగారి ఇంటికి వెళ్లి అక్కడే ఉంది. ఈ విషయమై పలుమార్లు పంచాయితీ పెట్టినా శ్రీను వైఖరిలో మార్పురాలేదు. దీంతో విజయ తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది. శ్రీను ఆమెపై కక్ష పెంచుకున్నాడు. 2021 అక్టోబరు 31వ తేదీన హర్యతండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన క్రమంలో విజయను భర్త శ్రీను పదునైన ఆయుధంతో విజయను విచక్షణారహితంగా నరికి చంపాడు. విజయ తండ్రి తౌర్య ఫిర్యాదు మేరకు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం సరైన ఆధారాలు కోర్టుకు సమర్పించారు.

బుధవారం విచారణ అనంతరం నిందితుడికి జీవిత ఖైదీతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి నిందితుడికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ సీఐ రవీందర్‌తో సీఐ ధనుంజయ, ఎస్‌హెచ్‌వో రాముర్తి, ఏపీపీ జవహర్‌లాల్‌ను ఎస్పీ అభినందించారు.